

manisakshiteluguda liy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 27 : సోమవారం , 12 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

రైతు పట్ల అనుచిత వ్యాఖ్యలు.. గజ్వేల్ తహసీల్దార్ పై సస్పెన్షన్ వేటు



"పురుగుల మందు తాగలేదా?" అంటూ అధికారి చేసిన వ్యాఖ్యల వీడియో వైరల్

ప్రజ్ఞగ్రహం వెల్లువెత్తడంతో విచారణకు ఆదేశించిన కలెక్టర్

ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ

డిజిటల్ అరెస్ట్ మోసం: రూ. 2.5 లక్షలు పోగొట్టుకుని విద్యార్థిని ఆత్మహత్య



డిజిటల్ అరెస్ట్ మోసానికి పాట్నాలో యువతి ఆత్మహత్య

సైబర్ నేరగాళ్లకు రూ. 2.5 లక్షలు సమర్పించుకున్న బాధితురాలు

ఇది హత్యేనని, పోలీసుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబం ఆరోపణ

ఘటనా స్థలికి సమీపంలో మరో వ్యక్తి మృతదేహం లభ్యం

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



హైదరాబాద్‌లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు.. రెండు రోజుల్లో 480 మంది మందుబాబుల పట్టివేత

'అరైవ్-అలైవ్' అంటూ డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా.. హైదరాబాద్ నగరవాసులు మాత్రం తమ పద్ధతి మార్చుకోవడం లేదు. కేవలం రెండు రోజులపాటు చేపట్టిన తనిఖీల్లోనే 480 మందికి పైగా వాహనదారులు అరెస్ట్ అయ్యారు.

హైదరాబాద్, అక్టోబర్ 11: మద్యం మత్తులో వాహనాలు డ్రైవ్ చేయొద్దంటూ అటు ప్రభుత్వం.. ఇటు ట్రాఫిక్ పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా.. ఆశించిన రీతిలో ఫలితాలు సాధించట్లేదని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ లక్ష్యంగా.. నగరంలో రెండు రోజుల పాటు నిర్వహించిన తనిఖీల్లో 480 మందికి పైగా వాహనదారులు మద్యంమత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వీరిలో 411 మంది ద్విచక్ర వాహనదారులే ఉండడం గమనార్హం. అరెస్టయిన వారిలో అత్యధికంగా 30 మంది ఆటో డ్రైవర్లు, 38 మంది కార్ డ్రైవర్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బ్రీత్ అనలైజర్ టెస్ట్‌లో బీఏసీ పాయింట్లు 300 దాటిన వారు నలుగురు పట్టుపడ్డారని.. దీన్ని బట్టి ప్రమాదస్థాయిని అర్థం చేసుకోవచ్చని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. కాగా.. బీఏసీ 30 పాయింట్లు దాటితే.. భారీ జరిమానా విధించడం, లైసెన్స్ రద్దు చేయడం,

ప్రభుత్వం భయపడుతోంది..

అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది: సీజేపీ



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న శాంతియుత నిరసనలను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఈ పోరాటాన్ని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంగా మార్చుకుందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తీవ్రంగా ఆరోపించింది. ముందస్తు అరెస్టు కింద అదుపులోకి తీసుకున్న తర్వాత విడుదలైన కొన్ని గంటలకే, సీజేపీ సహ కన్వీనర్ అశుతోష్ రంకా ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అశుతోష్ రంకా మాట్లాడుతూ, "గత 72 గంటల్లో దేశం తీవ్రమైన అరాచక పాలనను చూసింది. నిర్దేశిత ప్రాంతంలో శాంతియుతంగా నిరసన తెలియజేయాలనుకున్న వేలాది మందిని దేశవ్యాప్తంగా అదుపులోకి తీసుకున్నారు. నిన్న మమ్మల్ని విమానం నుంచి

సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోందని సీజేపీ ఆరోపణ

గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశామన్న అశుతోష్ రంకా

మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శ

సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషమని వ్యాఖ్య

తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు

ప్రపంచ మార్కెట్‌పై తెలంగాణ కన్ను..

సన్న బియ్యం ఎగుమతికి ప్రణాళికలు





తెలంగాణ సన్న బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు తరలించే ప్రయత్నాలు

మనీలా సదస్సులో విదేశీ కొనుగోలుదారులకు ప్రభుత్వ ఆహ్వానం

రాష్ట్రంలో భారీగా పెరిగిన సన్న బియ్యం ధరలు.. కిలో రూ.80 పైనే

ఎగుమతులపై పోటీ ప్రభావం, మిల్లర్ల ఆందోళన

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పండుతున్న మేలురకం సన్న బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఆసియా, ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల్లోని కొనుగోలుదారులతో దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన 'అంతర్జాతీయ ప్రపంచ వరి సదస్సు (ఐడబ్ల్యుఆర్‌సీ) 2026'లో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తన లక్ష్యాలను స్పష్టం చేసింది. ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, తెలంగాణ బియ్యాన్ని నేరుగా కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలని అంతర్జాతీయ

డేటా సెంటర్ల ఏర్పాటులో వాటి భద్రత, గోప్యత కీలకం: మంత్రి శ్రీధర్ బాబు



డేటా సెంటర్ల ఏర్పాటులో వాటి భద్రత, గోప్యత కీలకం: మంత్రి శ్రీధర్ బాబు

డేటా రక్షణ, గోప్యతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. డేటా గోప్యతను కాపాడటం, డిజిటల్ వ్యవస్థలను సురక్షితంగా ఉంచడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటులో వాటి భద్రత, గోప్యత కీలక అంశాలని ఆయన వివరించారు.

హైదరాబాద్, అక్టోబర్ 11: డేటా రక్షణ, గోప్యతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. డేటా గోప్యతను కాపాడటం, డిజిటల్ వ్యవస్థలను సురక్షితంగా ఉంచడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటులో వాటి భద్రత, గోప్యత కీలక అంశాలని ఆయన వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లో బిలియన్స్ ఏఐ సెంటర్ (ూ× జవత్‌వతీ)ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏఐ సాధనాలను ఉపయోగించేటప్పుడు అవి ఎంత బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాయో పరిశీలించాల్సి ఉందన్నారు. ఏఐ వినియోగంలో బాధ్యత, పారదర్శకత,

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

ప్రభుత్వం భయపడుతోంది.. అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది: సీజేపీ

"ఒక విషయం స్పష్టమైంది. ఎన్నికల సంఘం, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ పోరాటాన్ని ప్రధాని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా మార్చారు" అని ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ఎన్నికల సంఘం, పూర్తిగా ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాల కనుసన్నల్లోనే పనిచేస్తోందని, కేవలం బీజేపీని ఎన్నికల్లో గెలిపించడమే లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కుటుంబంలో జరిగిన విషాదం పట్ల ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై అశుతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అభిజీత్ నాయనమ్మ మరణవార్త తెలిసినప్పుడు కూడా ఢిల్లీ పోలీసులు అత్యంత అమానవీయంగా ప్రవర్తించారని, కెమెరాలు, మైక్రోఫోన్లతో వచ్చి ఆ విషాదాన్ని కూడా ఒక ప్రదర్శనగా మార్చడానికి ప్రయత్నించారని ఆరోపించారు. "తన తల్లిదండ్రులు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని, వారికి సులభంగా ఆందోళన కలుగుతుందని, అందుకే తన కజిన్‌తో మాట్లాడనివ్వాలని అభిజీత్ వేడుకున్నా ఢిల్లీ పోలీసులు కనికరించలేదు" అని రంకా తెలిపారు.

తాను తన నాయనమ్మ అంత్యక్రియల కోసం మహారాష్ట్రలోని సొంత ఊరికి వెళుతున్నానని, అయితే సీజేపీ వెనక్కి తగ్గదని, బెదిరింపులకు భయపడదని అభిజీత్ దిప్కే స్పష్టం చేశారు. అభిజీత్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో తామంతా అతడికి అండగా నిలుస్తామని రంకా అన్నారు.ఈ పోరాటంలో తమకు మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష నేతలకు సీజేపీ కృతజ్ఞతలు తెలిపింది. "నలుగురు మాజీ ముఖ్యమంత్రులు అరవింద్‌కజ్రీవాల్, మమతా బెనర్జీ, మాణిక్ సర్కార్, పినరయి విజయన్ వీధుల్లోకి వచ్చి యువతతో కలిసి నిలబడటం ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి వారు చేస్తున్న పోరాటానికి నిదర్శనం. వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు" అని రంకా పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ వంటి వామపక్ష విద్యార్థి సంఘాల సభ్యులను కూడా పోలీసులు అత్యంత క్రూరంగా అదుపులోకి తీసుకున్నారని ఆయన ఆరోపించారు. "ఈ పోరాటం ఇప్పుడే మొదలైంది. దీనిని ఒక యుద్ధంగా మార్చినందుకు ప్రభుత్వం సిగ్గుపడాలి" అని ఆయన వ్యాఖ్యానించారు.

హైదరాబాద్‌లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు.. రెండు రోజుల్లో 480 మంది మందుబాబుల పట్టివేత

'అరైవ్-అలైవ్' అంటూ డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా.. హైదరాబాద్ నగరవాసులు మాత్రం తమ పద్ధతి మార్చుకోవడం లేదు. కేవలం రెండు రోజులపాటు చేపట్టిన తనిఖీల్లోనే 480 మందికి పైగా వాహనదారులు అరెస్ట్ అయ్యారు.హైదరాబాద్, అక్టోబర్ 11: మద్యం మత్తులో వాహనాలు డ్రైవ్ చేయొద్దంటూ అటు ప్రభుత్వం.. ఇటు ట్రాఫిక్ పోలీసులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా.. ఆశించిన రీతిలో ఫలితాలు సాధించట్లేదని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ లక్ష్యంగా.. నగరంలో రెండు రోజుల పాటు నిర్వహించిన తనిఖీల్లో 480 మందికి పైగా వాహనదారులు మద్యంమత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వీరిలో 411 మంది ద్విచక్ర వాహనదారులే ఉండడం గమనార్హం. అరెస్టయిన వారిలో అత్యధికంగా 30 మంది ఆటో డ్రైవర్లు, 38 మంది కార్ డ్రైవర్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బ్రీత్ అనలైజర్ టెస్ట్‌లో బీఏసీ పాయింట్లు 300 దాటిన వారు నలుగురు పట్టుపడ్డారని.. దీన్ని బట్టి ప్రమాదస్థాయిని అర్థం చేసుకోవచ్చని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. కాగా.. బీఏసీ 30 పాయింట్లు దాటితే.. భారీ జరిమానా విధించడం, లైసెన్స్ రద్దు చేయడం, వాహనాన్ని సీజ్ చేయడం లేదా జైలు శిక్ష విధించడం లాంటి కఠినమైన శిక్షలు వేస్తారని వారు తెలిపారు.

ప్రపంచ మార్కెట్‌పై తెలంగాణ కన్ను.. సన్న బియ్యం ఎగుమతికి ప్రణాళికలు

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పండుతున్న మేలురకం సన్న బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఆసియా, ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల్లోని కొనుగోలుదారులతో దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన 'అంతర్జాతీయ ప్రపంచ వరి సదస్సు (ఐడబ్ల్యూఆర్‌సీ) 2026'లో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తన లక్ష్యాలను స్పష్టం చేసింది.ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, తెలంగాణ బియ్యాన్ని నేరుగా కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలని అంతర్జాతీయ రిటైలర్లు, ఫుడ్ కంపెనీలు, ఎగుమతిదారులను ఆహ్వానించారు. కేవలం దేశీయంగా మిగులు నిల్వలను నిర్వహించడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో అధిక విలువను సృష్టించడంపై దృష్టి సారించామని ఆయన వివరించారు. దేశీయ ఆహార భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.గత సీజన్‌లో తెలంగాణలో 18.5 మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందని, ఇది దేశ మొత్తం ఉత్పత్తిలో దాదాపు 12 శాతమని స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. విదేశీ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అధిక నాణ్యత కలిగిన సన్న, మేలురకం బియ్యాన్ని బ్రాండెడ్, ట్రేసబుల్ (ఎక్కడ పండిందో గుర్తించే వీలున్న) పద్ధతిలో సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గత ఏడాది ఫిలిప్పీన్స్‌కు 30,000 టన్నుల బియ్యాన్ని విజయవంతంగా ఎగుమతి చేసిన అనుభవంతో ఈ కొత్త ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.

పెరుగుతున్న దేశీయ ధరలు, మిల్లర్ల ఆందోళనఒకవైపు ప్రభుత్వం ఎగుమతులపై దృష్టి సారిస్తుండగా, మరోవైపు రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. 'సన్న బియ్యం' పీడీఎస్ పథకం కింద ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం సేకరించడం, కొన్ని జిల్లాల్లో వరి సాగు తగ్గడం, ఎల్ నినో ప్రభావంపై ఆందోళనల కారణంగా బహిరంగ మార్కెట్‌లో బియ్యం లభ్యత తగ్గింది. దీంతో కొద్ది వారాల క్రితం కిలో రూ.70 ఉన్న సన్న బియ్యం ధర ఇప్పుడు రూ.80-82కి చేరింది. 25 కిలోల బస్తా ధర రూ.2,150 సమీపంలో పలుకుతోంది.

డిజిటల్ అరెస్ట్ మోసం: రూ. 2.5 లక్షలు పోగొట్టుకుని విద్యార్థిని ఆత్మహత్య

సైబర్ నేరగాళ్లు పన్నిన 'డిజిటల్ అరెస్ట్' వలలో చిక్కుకుని ఓ యువతి ప్రాణాలు తీసుకుంది. ఈ దారుణ ఘటన బీహార్ రాజధాని పాట్నాలో చోటుచేసుకుంది. సుమారు రూ. 2.5 లక్షలు పోగొట్టుకోవడంతో పాటు నేరగాళ్ల వేధింపులు తట్టుకోలేక 22 ఏళ్ల గ్రాడ్యుయేట్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.వివరాల్లోకి వెళితే.. పాట్నాలోని కంకర్‌బాగ్ ప్రాంతానికి చెందిన యువతిని సెప్టెంబర్ నుంచి సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా చేసుకున్నారు. తాము ప్రభుత్వ అధికారులమని నమ్మించి, చట్టపరమైన కేసులో ఇరికిస్తామని బెదిరించారు. ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసంతో భయపడిపోయిన బాధితురాలు, వారు చెప్పినట్టు పలు ఖాతాలకు విడతలవారీగా రూ. 2.5 లక్షల వరకు బదిలీ చేసింది.అక్టోబర్ 5న ఇంటి నుంచి వెళ్లిన యువతి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు అక్టోబర్ 6న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో అక్టోబర్ 10, శుక్రవారం రోజున కుమ్రార్ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ఆమె మృతదేహాన్ని గుర్తించారు. అయితే, ఇది ఆత్మహత్య కాదని, హత్యేనని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.

డేటా సెంటర్ల ఏర్పాటులో వాటి భద్రత, గోప్యత కీలకం: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, అక్టోబర్ 11: డేటా రక్షణ, గోప్యతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. డేటా గోప్యతను కాపాడటం, డిజిటల్ వ్యవస్థలను సురక్షితంగా ఉంచడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటులో వాటి భద్రత, గోప్యత కీలక అంశాలని ఆయన వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లో బిలియన్స్ ఏఐ సెంటర్ (ూ× జవత్‌వతీ)ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏఐ సాధనాలను ఉపయోగించేటప్పుడు అవి ఎంత బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాయో పరిశీలించాల్సి ఉందన్నారు. ఏఐ వినియోగంలో బాధ్యత, పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించుకోవడంతోపాటు దాని ద్వారా ఎదురయ్యే సవాళ్లపైనా దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. డిజిటల్ భద్రతకు ప్రాధాన్యమిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సంప్రదాయ విద్యా విధానాలకు సాంకేతికతను జోడించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

రైతు పట్ల అనుచిత వ్యాఖ్యలు.. గజ్వేల్ తహసీల్దార్ పై సస్పెన్షన్ వేటు

సిద్దిపేట జిల్లాలో ఓ రైతు పట్ల అమానవీయంగా, అనుచితంగా వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. భూ వివాదం విషయమై తనను కలిసేందుకు వచ్చిన రైతును కించపరిచేలా మాట్లాడాడంటూ గజ్వేల్ తహసీల్దార్ చిట్టంపల్లి స్వామిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.వివరాల్లోకి వెళితే.. గజ్వేల్ మండలం మక్త మాసన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు యేసు, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) భూ సేకరణ పరిహారం విషయంలో తన బంధువులతో ఉన్న వివాదంపై మాట్లాడేందుకు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో కలిసి ఆయన తహసీల్దార్ స్వామిని కలిశారు. రైతు తన సమస్యను వివరిస్తుండగా, అధికారి స్పందించిన తీరు తీవ్ర వివాదాస్పదమైంది. "ఇంకా బతికే ఉన్నావా? పురుగుల మందు తాగలేదా?" అంటూ తహసీల్దార్ రైతును ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే అలా అన్నారా అని ప్రశ్నించగా.. "అవును, ఉద్దేశపూర్వకంగానే అన్నాను" అని అధికారి బదులివ్వడం వీడియోలో స్పష్టంగా రికార్డయింది.

ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తహసీల్దార్ తీరుపై తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమైంది. రైతుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) ప్రాథమిక విచారణ జరిపి, తహసీల్దార్ ప్రవర్తన సరికాదని నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ఆధారంగా కలెక్టర్.. తహసీల్దార్ స్వామిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే.. ఈ ఘటన సుమారు 5-6 నెలల క్రితం జరిగిందని, ఆ తర్వాత తన భూ వివాదం పరిష్కారమై పరిహారం డబ్బులు కూడా బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని రైతు యేసు స్వయంగా వెల్లడించిన మరో వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. ఘటన పాతదే అయినప్పటికీ, అధికారి ప్రవర్తన సరైంది కాదన్న విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

ఎల్‌నినో ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రభుత్వం శతవిధాల కృషి భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలకు ప్రణాళిక
కేంద్రాన్ని కలిసి తెలంగాణకు ప్రత్యేక ప్యాకేజీ కోరతాం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి.....

హైదరాబాద్ /కూసుమంచి:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 12:

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర జల వనరుల సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఇప్పటికే రైతులు సాగు చేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండో పంట వేసి ఇబ్బందులు పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం కూసుమంచి మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఐటీడీఏ నిధులు రూ.1.63 కోట్లతోమంగలితండా--దుబ్బతండా మధ్య నిర్మించనున్న బీటీ రహదారి పనులకు, జుజ్జుల్ రావుపేటలో రూ.45 లక్షలతో చేపట్టనున్న ఓవర్‌హెడ్ ట్యాంకు, పైపులైన్ పనులకు

శంకుస్థాపన చేశారు. మంగలితండాలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అలాగే.. హటియాతండాలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ బదావత్ వీరన్న తండ్రి బాషా కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల శ్రీకార సభల్లో మంత్రి ప్రసంగించారు.

రూ.15 పెట్టినా విద్యుత్తు దొరకడం లేదుగతంలో యూనిట్ విద్యుత్తు రూ.7, రూ.8కు లభించేదని, ప్రస్తుతం విద్యుత్తు కొరత తీవ్రంగా ఉందని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. యూనిట్‌కు రూ.15 చెల్లించి కొనుగోలు చేయాలన్నా దేశంలో విద్యుత్తు లభించని పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. భూగర్భ జలమట్టాలు క్రమంగా పడిపోతున్న నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఇప్పటి నుంచే పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెండో పంట సాగు వద్దు..ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో రైతులు రెండో పంట సాగు చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వేసిన తొలి పంటను కాపాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. రెండో పంట వేసి, నీరు అందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి తెచ్చుకోవద్దని, ప్రభుత్వ సూచనలను పాటించాలని కోరారు.కంద్రాన్ని కలిసి ప్రత్యేక ప్యాకేజీ కోరతాంఎల్‌నినో ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్రంగా ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గ బృందం ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి తెలంగాణలో నెలకొన్న పరిస్థితులను వివరించనున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి అధిక ఆర్థిక సహాయం అందించేలా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, జీ రామ్ జీ పథకం కింద గ్రామాల్లో అదనపు పనిదినాలు కల్పించాలని కేంద్రాన్ని అభ్యర్థించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ దివాకర.టీఎస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. హఫీజుద్దీన్, జూకూరి గోపాలరావు, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.







మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మహిళా మృతదేహం వెలికితీత?

పెద్దపల్లి జిల్లా:/ ధర్మారం (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 12:

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన గంగాధర లక్ష్మి అనే మహిళ శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది, దీంతో కుటుంబ సభ్యులు హడావుడిగా అదే రోజు రాత్రి అంత్యక్రియలు చేయ డంతో, కాలనీవాసు లకు అనుమానం వ్యక్తం చేయగా పోలీసులు విచారణ చేపట్టారు. లక్ష్మి మరణం పై అనుమానాలు వ్యక్తం కాగా..గతంలో కూడా కుటుంబ కలహాలతో అత్త,కోడలు మధ్య తరచు గొడవలు జరిగేవి పోలీస్ స్టేషన్ కు కూడా వెళ్లడం జరిగింది. ఇట్టి విషయాన్ని సింగిరెడ్డి సరోజన, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అనంతరం సిఐ ప్రవీణ్ కుమార్, తెలిపిన వివరాల ప్రకారం.. అనుమాన స్థితిలో శనివారం ఉదయం మరణిం చిన లక్ష్మి మృతదేహా నికి అదే రోజు రాత్రి సుమారు 7గంటల ప్రాంతంలో బంధువు లు లక్ష్మి, మృత దేహా నికి అంత్యక్రియలు నిర్వహించారు.మృతురాలికి దగ్గర బంధువైన అదే కాలనీకి చెందిన సింగిరెడ్డి సరోజన, అనే మహిళ లక్ష్మి అనుమానాస్పదంగా మృతి చెందిందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు..ఈరోజు మృతదేహాన్ని వెలికి తీసి తహసిల్దార్ డి.శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కార్తీక్ సమక్షం లో పోస్టుమార్టం చేయడం జరిగింద న్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తా మని సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



ఘనంగా దుర్గాదేవి నవరాత్రి అమ్మవారి ఊరేగింపుల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్....

జగిత్యాల: (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 12:





జగిత్యాల పట్టణంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఊరేగింపులో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు.అదేవిధంగా కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఊరేగింపుతో పాటు, మార్కండేయ దేవాలయంలో కొలువుదీరిన శ్రీ గాయత్రి దుర్గాదేవి అమ్మవారి ఊరేగింపులోనూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిన్నారులు అమ్మవారి వివిధ రూపాల్లో అలంకరించుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారి ఊరేగింపుల్లో భక్తులు జ్యోతి నృత్యాలు చేస్తూ, భక్తి పాటలతో సందడి చేశారు. దీంతో జగిత్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.జగిత్యాల పట్టణంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుండగా, ఈ ఏడాది కూడా వివిధ సేవా సమితుల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో కస్తూరి శ్రీనివాస్, అనుమల్ల చంద్రం, అనుమల్ల శ్రీనివాస్ (ూం ఖుంబ), గాజుల నరసయ్య, నవదుర్గ సేవ సమితి ట్రస్ట్ సభ్యులు . గుగ్గిళ్ళ నాగభూషణం, సిరిపురం నిరంజన్, వనమాల అనిల్ కుమార్, గుగ్గిళ్ళ రాంబాబు, కనుక దుర్గా సేవా సమితి సభ్యులు, బాల చంద్రశేఖర్, వీరబత్తిని అనిల్ కుమార్, సింగం గంగాధర్, వడ్డపెల్లి శ్రీనివాస్, తిరుపురం రాజలింగం, నందగిరి నర్సయ్య, బాల సత్యనారాయణ, పద్మశాలి సేవా సంఘ అడక్ కమిటీ సభ్యులు , కౌన్సిలర్ మానపురి పవిత్ర మహేష్, చిన్నారులు భావత్ బాంధవులందరూ పాల్గొనడం జరిగింది.

మన ఏసీ కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.....

జగిత్యాల: (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 12:

జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డులో క్యాదాసు నవీన్ కుమార్. వారి మిత్రబృందం నూతనంగా ఏర్పాటు చేసిన మన ఏసీ కన్వెన్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా కన్వెన్షన్‌ను ఏర్పాటు చేసిన నవీన్ కుమార్ వారి మిత్రబృందానికి ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ప్రారంభించిన కన్వెన్షన్ విజయవంతంగా అభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న కౌన్సిలర్ వేముల శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి, జుంబర్తి రాజకుమార్, కమల్, మన్సూర్, పృధ్వి, మరి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



టిఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు...

మంచిర్యాల,(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్12:

జిల్లాలోని నస్పూర్ లో గల టీఎన్జీవో హౌసింగ్ సొసైటీలో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం హౌసింగ్ కాలనీలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం సైతం కాలనీ మహిళలు, సభ్యులు బతుకమ్మ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని, బతుకమ్మ ఉత్సవాలను దిగ్విజయం చేయాలని కోరారు. అందరిపై గౌరమ్మ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్, కార్యదర్శి కస్తూరి నాగేశ్వర్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షుడు నడిమెట్ల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి సునీత, సభ్యులు, కాలనీ మహిళలు పాల్గొన్నారు





ఘనంగా శరన్నవ రాత్రి ఉత్సవాలు ప్రారంభం...

జగిత్యాల/గొల్లపల్లి: (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 12:

గొల్లపల్లి మండల కేంద్రంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. దుర్గామాతలను శోభయాత్ర తో గ్రామంలోని మండపాలకు తీసుకు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. శోభయాత్రలో ఒగ్గు కళాకారుల విన్యాసాలు, భవాని దీక్ష పరుల, చిన్నారుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మండలంలోని రాఘవపట్నం గ్రామంలోని అమ్మ భవాని సేవా సమితి, నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని ఆయా గ్రామాలలో దుర్గాదేవిని నెలకొల్పి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



ప్రతి ఒక్కరి జీవితంలో వ్యాయామం భాగం కావాలి

పట్టణ ఎస్ఐ గోపతి నరేష్....

మందమర్రి, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 12:

ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో వ్యాయామం, రన్నింగ్, వాకింగ్ ను తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏసీసీ క్వారీలో జీటీఆర్ ఫౌండేషన్, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఫారెస్ట్ ట్రైల్ రన్ కార్యక్రమంలో ఆయన పాల్గొనగా, ఎస్ఐ గోపతి నరేష్ తో పాటు మందమర్రి రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పరుగులు తీశారు. అనంతరం ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ వ్యాయామం, రన్నింగ్, వాకింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా యువత మారథాన్ లలో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవచ్చునని తెలిపారు. మందమర్రి రన్నర్స్ అసోసియేషన్ సభ్యుడు గుడికందుల రమేష్ మాట్లాడుతూ, ప్రకృతి ఒడిలో రన్నింగ్ చేయడం ఎంతో ఆహ్లాదకరమైన అనుభూతిని ఇస్తుందని తెలిపారు. ఫారెస్ట్ ట్రైల్ రన్ లో మందమర్రి రన్నర్స్ నుంచి 10 మంది సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు. భవిష్యత్తులో నిర్వహించే మారథాన్ లలోనూ మందమర్రి రన్నర్స్ తరపున సభ్యులకు మార్గదర్శకత్వం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి రన్నర్స్ సభ్యులు ముదారపు అనిల్, రామంచ తిరుపతి, మ్యాజిక్ సాయి, శ్రీరాముల వెంకటేష్, డాక్టర్ రవి, గోపికృష్ణ, జక్కుల ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మిక గర్జన సభను విజయవంతం చేయండి

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్...

మందమర్రి, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 12:

గోదావరిఖనిలో అక్టోబర్ 14న నిర్వహించే సింగరేణి కార్మిక గర్జన భారీ బహిరంగ సభకు సింగరేణి కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన బిఆర్ఎస్, టిబిజికేఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ, సింగరేణి కార్మిక గర్జన భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటిఆర్) ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. గోదావరిఖని సభకు పట్టణం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, టిబిజికేఎస్ యూనియన్ నాయకులు, సింగరేణి కార్మికులు, యువ నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి, సభను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా జరిగే ఈ సభను ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి, విజయవంతం చేయాలని సూచించారు. కార్మికుల గొంతుకుగా నిలుస్తూ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న సభకు మందమర్రి నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్



పార్టీ సీనియర్ నాయకుడు, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ రాజశేఖర్, బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు బండారు సూరిబాబు, ఎండి అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, మద్ది శంకర్, బోరిగం వెంకటేష్, పంజాల ఈశ్వర్, బుపెల్లి కనకయ్య, కనకం రవి, పల్లె నర్సింగ్, మేడిపల్లి మల్లేష్, బిళ్ల మాధవరెడ్డి, దాసరి రాజనర్సు, బైరి శంకర్, వీరారెడ్డి, తాళ్లపల్లి సారయ్య, కొండల్ రావు, తోట రాజిరెడ్డి, శంకర్, పని ప్రతాప్, పూసల ఓదెలు, మొగురం శ్రీనివాస్, తొగరి లింగమూర్తి, తొగరి వెంకన్న, రవి వర్మ, ఐ రమేష్, తొగరి వెంకటేష్, మటన్ శేఖర్, కోడం శ్రీనివాస్, మంత్రి మహేష్, వొద్దాం సాగర్, నరహరి, సాధురీ కుమార్, ఆకుల రవి, రమేష్, నార్లపూర్ శంకర్, యువ నాయకులు బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, ఎండి ముస్తఫా, దాసరి నవీన్, సీపెల్లి సాగర్, సంగర్తి సంతోష్, బెల్లం అరుణ్, ముల్కల రమేష్, కంది తిరుపతి, కుమార్ దాడి, శనిగారపు అరుణ్, కంపెల్లి సుధాకర్, ఎండి మెహరాన్, సాదిక్, రవి కుమార్ లు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్, కవి మట్టె రవీందర్ కు మహాత్మాగాంధీ జాతీయ పీస్ అవార్డు

అవార్డు ప్రధానం చేసిన తెలంగాణా హైకోర్టు సూపరింటెండెంట్ అంజనీ కుమారి...

మందమర్రి, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 12:

పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, కవి మట్టె రవీందర్ కు మహాత్మాగాంధీ నేషనల్ పీస్ అవార్డు - 2026 పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మార్కాపురం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ నిర్వాహకులు ఆయనకు ఈ అవార్డును బహూకరించారు. జిల్లాలో సీనియర్ పాత్రికేయుడైన రవీందర్ కొన్ని సంవత్సరాలుగా సాహితీ రంగంలోనూ రాణిస్తున్నారు. ఆయన సాహితీ సేవలకు గుర్తింపుగా నిర్వాహకులు రవీందర్ ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల నుండి వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మొత్తం 48 మంది ఈ పురస్కారానికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహాత్మా నీకో వందనం అనే శీర్షికతో రాసిన కవితను రవీందర్ చదివి శ్రోతలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొట్టెముక్కుల చెన్నకేశవులు, ముఖ్య అతిథులుగా రాష్ట్ర హైకోర్టు సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి, దిశా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి సుబ్బాయమ్మ,



నారాయణ స్వామి, సంఘ సేవకుడు నారాయణ రెడ్డి, ఎం నాగిరెడ్డి, వరల్డ్ రికార్డు గ్రహిత బి చంద్ర శేఖర్, ఎస్కే కరీముల్లా లు హాజరుకాగా, పలువురు కవులు, సామాజిక సేవా ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా ఇటీవలే భద్రాచలంలో అక్షర కిరీటి అవార్డు పొందిన మట్టె రవీందర్ ఇప్పుడు మహాత్మాగాంధీ నేషనల్ పీస్ అవార్డును అందుకోవడం విశేషం. అంచెలంచెలుగా ఎదుగుతూ, సాహిత్య సేవకు తన వంతు కృషి చేస్తున్న రవీందర్ ను పట్టణ ప్రజలు, పాత్రికేయులు, పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

రైతు వేదికల్లో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి ::

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌లిఎల్-నినో ప్రభావం, ప్రస్తుత పంటల సంరక్షణ పై ముఖ్య మంత్రి మార్గదర్శనం

యాసంగి సాగు ప్రణాళిక పై రైతులతో ముఖాముఖి...

జగిత్యాల,(మణి సాక్షి) కలెక్టరేట్ న్యూస్ అక్టోబర్-12:

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం, అక్టోబర్ 12న ఉదయం 11:30 గంటల నుంచి రైతులతో నిర్వహించనున్న వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లాలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

ఎల్-నినో ప్రభావం, ప్రస్తుతం సాగులో ఉన్న పంటల సంరక్షణ, రాబోయే యాసంగి సీజన్‌లో పంటల సాగు ప్రణాళికతో పాటు వ్యవసాయానికి సంబంధించిన వివిధ అంశాలపై ముఖ్యమంత్రి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ సంబంధిత అంశాలపై మార్గదర్శనం చేయడంతో పాటు, వారితో ముఖాముఖి నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరించనున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కలిగిన అన్ని రైతు వేదికల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని మండల అధికారులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన రైతు వేదికల్లో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.సంబంధిత అధికారులు ముందుగానే రైతు వేదికలకు చేరుకుని, కార్యక్రమం సజావుగా



నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ముందస్తుగా సమాచారం అందించి, వారు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, యాసంగి పంటల సాగు ప్రణాళికపై మార్గదర్శనం అందనున్న నేపథ్యంలో రైతుల భాగస్వామ్యం కీలకమని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

మసీద్-ఎ-హజూరీ కమిటీ నియామకం....

జగిత్యాల, (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 12:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని హజూరి మహల్లాలో ఉన్న అషూర్ ఖానా, మసీద్-ఎ-హజూరీల నిర్వహణకు మేనేజింగ్ కమిటీని నియమిస్తూ ఆదివారం తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనాబ్ మహ్మద్ అసదుల్లా ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు ప్రొసీడింగ్స్ నెం. 01/జెజిటీవైఎల్/ఎంసీ/2025/జడ్-xఎ, తేదీ 29-09-2026 ప్రకారం మహ్మద్ అబ్దుల్ మోహ్సిన్ దరఖాస్తు మేరకు, వక్ఫ్ ఇన్స్పెక్టర్ ఆడిటర్, సర్వేయర్ నివేదిక ఆధారంగా, చైర్మన్ ఆదేశాలతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. వక్ఫ్ చట్టం 1995 సెక్షన్ 18 ప్రకారం ఏడాది కాలానికి (బోర్డు రాటిఫికేషన్ కు లోబడి) ఈ కమిటీని నియమించారు. 6 నెలల్లోగా అషూర్ ఖానాను పునరుద్ధరించాలని ఆదేశించారు. కాగా మహ్మద్ అబ్దుల్ మోహ్సిన్ ను అధ్యక్షులుగా, ఖాజా తాజుద్దీన్ ను ఉపాధ్యక్షులుగా, షేక్ అర్షద్ హుస్సేన్ ను కార్యదర్శిగా, మహ్మద్ అబ్దుల్ మాలిక్ ముకర్రం ను ప్రధాన కార్యదర్శిగా,
మహ్మద్ ఖిజర్ ను కోశాధికారిగా నియమించారు. అషూర్ ఖానాతో పాటు దానికి అనుబంధంగా ఉన్న మసీదును కూడా కమిటీ నిర్వహించాలని, వక్ఫ్ రెగ్యులేషన్స్ 2009 ప్రకారం విధులు నిర్వర్తించాలని, ఉల్లంఘిస్తే వక్ఫ్ చట్టం 1995 సెక్షన్ 67 కింద చర్యలు ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు...

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 12:

పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ క్యాంప్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు పి ఆర్ టి యు టి ఎస్ మహిళ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు జమున రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చందన వసంత అనిత రాష్ట్ర కార్యదర్శిలు అనూజ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీదేవి కార్యవర్గ సభ్యులు నాగరాణి తరంగిణి మాధవి రజిత శ్రీవాణి రచన శ్రీలత సునీత రజిత శ్రీలత సంధ్య సుధ విజయలక్ష్మి జయశ్రీ సరిత సుమలత తదితరులు పాల్గొన్నారు



ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఇప్పుడున్నది ఎమర్జెన్సీ కాదు, ముందు జాగ్రత్త చర్యలేనన్న కిషన్ రెడ్డి
ప్రజాస్వామ్యంపై పాఠాలు చెప్పే అర్హత కాంగ్రెస్‌కు లేదని విమర్శ
తెలంగాణకు వచ్చి చూడాలంటూ రాహుల్ గాంధీకి సవాల్
బీజేపీ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ అడ్డుకుంటోందని ఆరోపణ
దేశంలో అశాంతికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని వ్యాఖ్య

నిజమైన ఎమర్జెన్సీ అంటే ఏమిటో, ఆ సమయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డారో రాహుల్ గాంధీ ముందుగా తెలుసుకోవాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హితవు పలికారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బీజేపీని ఎలా అణచివేస్తోందో స్వయంగా చూడటానికి రావాలని ఆయన రాహుల్‌ను ఆహ్వానించారు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలను, 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీతో విపక్షాలు పోల్చడంపై కిషన్ రెడ్డి స్పందించారు. ఇవి ఎమర్జెన్సీ కాదని, దేశంలో అశాంతి సృష్టించేందుకు కొన్ని దేశ వ్యతిరేక, అంతర్జాతీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అందుకే ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. విపక్షాలు లేనిపోని సమస్యలను సృష్టించి వ్యవస్థను దెబ్బతీయాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు.

ప్రజాస్వామ్యం పేరుతో కాంగ్రెస్ పార్టీ తమకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. “1975లో కాంగ్రెస్ వేలాది మందిని జైళ్లలో పెట్టింది, మీడియాపై నిషేధం విధించింది, పౌరుల హక్కులను కాలరాసింది” అని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో తాము శాంతియుతంగా కార్యక్రమాలు చేయాలన్నా హైకోర్టు అనుమతి తీసుకోవాల్సి వస్తోందని, ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎలాంటి ఆంక్షలు విధిస్తోందో రాహుల్ వచ్చి చూడాలని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు ‘సేవా సంకల్ప్ అభియాన్’ నిర్వహిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు సేవ చేయడం, వైద్య శిబిరాలు నిర్వహించడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వంటివి చేపడుతున్నామని ఆయన వివరించారు.

